

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## 16న సీఎం సభను విజయవంతం చేయాలి

**- రూ.800కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసిన సీఎం**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రఘునాథపల్లి, మార్చి 12 (ఆంధ్రప్రభ)**: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి రూ.800కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంబోత్సవానికి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16వ వస్తున్నందున ఘనస్వాగతం పలికేందుకు కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కేవెన్ ఎన్ ఫంక్షన్ హాల్లో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమాజానికి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అధ్యక్ష వహించగా మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభకు జన సమీకరణ వివరాలను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేసి సీఎంకి ఘన స్వాగతం పలకాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంపై ప్రేమతో అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోలేని విధంగా ఒక్క ఏడాదిలోనే 800కొట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నట్లు వెల్లడించారు. మండలంలోని ప్రతీ చెరువును గోదావరి జలాలతో నింపుతానని హామీ ఇచ్చారు. , అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా మండలంలోని ప్రతీ ఎకరానో సాగు నీరు అందించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు స్వయంగా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదే సభలో నియోజకవర్గానికి మరిన్ని ఎక్కువ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీఎంని కోరానున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు జోడేద్దుల వలే వ్యవహారిస్తున్నారని ఏద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగజి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు తోటకూరి రమేష్ యాదవ్, ఎండీ భాషమియా, బంద కుమార్, జిల్లా యువజన నాయకులు లోనె శ్రావణ్ కుమార్, గడ్డమీది కిరణ్‌గౌడ్, నియోజకవర్గం ఉపాధ్యాక్షులు నీలం యువరాజ్, మండల ఉపాధ్యాక్షులు బొమ్మెన భరత్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 14న కొమ్మాలకు పూర్వవైభవం తెస్తా

**- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు**

**గీసుగొండ, మార్చి 12 (ఆంధ్రప్రభ)**: మార్చి14న మణికొండ నుంచి కొమ్మాల వరకు ప్రభబండ్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. బుధవారం కొండా మురళీ గీసుగొండలో రీ ఎంట్రీతో కార్యకర్తలు సంబరాలు జరుపుకొని ఘన స్వాగతం పలికారు. కొమ్మాలకు పూర్వవైభవం తీసుకొస్తానని, జాతరకు భారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరగోని రాజ్‌కుమార్, నవీన్‌రాజు, భరత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండా మురళీధర్‌రావుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

# అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**టేకుమట్ల,మార్చి 12(ఆంధ్రప్రభ)** : అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డిమాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుట్ల శంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీం అత్తర్ ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా తమాషా వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు పోరాటం ఆగదని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మండల అధ్యక్షులు తూర్పాటి రాజు ఎంఎస్ఎఫ్ టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు మచ్చ పైడి మచ్చ సరోత్తం రెడ్డి, ఎలుకటి సాధయ్య జీడి రాజు జీడి చిరంజీవి ఎంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష చేస్తున్న దృశ్యం

# ఏఎమ్మార్ ఖర్చు చేసి సియస్ఆర్ నిధులపై విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

**మల్హర్,మార్చి 12(ఆంధ్రప్రభ)** : మండలంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌లో బొగ్గులు వెలితిస్తు ఏఎమ్మార్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సపరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ మందులకు ప్రైవేటు బిల్లులతో సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.-డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లను సేకరించిసురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ పీక కిరణ్ డిమాండచేశారు. కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ కంపెనీ సియస్ఆర్ నిధుల ఖర్చుల వివరాలను వెల్లడించకుండా ఏఎమ్మార్ అధికారులే తమ ఇష్టానుసారంగా వాడుకుంటు భూనిర్వాసిత గ్రామల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా నిధులు కాజేస్తున్న ఏఎమ్మార్ సంస్థ పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వప్రాథమికఆరోగ్యకేంద్రంలో ఏఎమ్మార్ వైద్య సిబ్బందితో ఏఎమ్మార్ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన ప్రభుత్వ మందులకు ప్రైవేటు బిల్లులతో పెద్ద ఎత్తున సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రితో సంబంధం లేకుండా ఏఎమ్మార్ కంపెనీ సపరేట్ డీస్పెన్సరీ ఏర్పాటు చేసుకుని వైద్య సేవలు అందించాలని కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు జిల్లా వైద్యాధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ దావాఖానలో ఏఎమ్మార్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు. అలాగే మండలంలో సియస్ఆర్ నిధులతో తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల చిన్నతూండ్ల తదతర గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తప్పుడు బిల్లులతో నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఓసిపికి 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న నివాస గృహాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఓసిపి వెదజల్లే దుమ్ము ధూళి, కాలుష్యం కారణంగా అనేక మంది నిర్వాసితులు దగ్గు, దమ్ము తదతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డేంజర్ జోన్ గృహాల సేకరణకు చర్యలు తీసుకుని నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కోకన్వీనర్ దుబాసి పార్వతి. దారకొండ శంకర్. నగేష్. విజయ్ కుమార్. సత్యానారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే ఆరాటం

**- కాంగ్రెస్‌ను విమర్శిస్తే ఊరుకోం**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి**

**శాయంపేట మార్చి 12 (ఆంధ్రప్రభ)**: ప్రజల్లో ఉనికిని కాపాడు కోవడానికే భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి ఆరటపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. రైతులు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. మాజీ ఎమ్మెల్యేరైతులను రెచ్చగొట్టే విధంగా పంప్ హౌస్ ఎదుట ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భూగర్బ జలాలు అడుగంటిన తరుణంలో చలి వాగులో నీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయడం జరిగిందన్నారు. చలి వాగు కాలువల మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో క్రాప్ హాలిడే ప్రకటించినప్పటికీ రైతుల కోరిక మేర జాలు కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా చలివాగును అడ్డుపెట్టుకుని చేపల వ్యాపారం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కట్ట ఎత్తుగా పోయిస్తానని హామీ ఇచ్చి గెలిచాక విస్మరించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చలివాగులో నీటి లెవెల్స్ తగ్గిపోయినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ధర్నా చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని మండిపడ్డారు. ఉనికి కోసం రైతులను ఆందోళనకు గురి చేయొద్దన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, హైదర్, మారపల్లి కట్టయ్య, వెంకటరాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, డిటి రెడ్డి, గజ్జి ఐలయ్య, రేణికుంట్ల సదయ్య, మార్కండేయ, బాసని రవి, రజినీకాంత్,రాజు, కుమార్, జక్కుల సంపత్, పల్లెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

## కాళేశ్వరంలో లారీల భీభత్సం

**- ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ**

**- స్కూల్ వ్యాన్ ఢీకొన్న మరో లారీ**

**మహాదేవపూర్,మార్చి 12(ఆంధ్రప్రభ)** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో బుధవారం జరిగిన వేరువేరు గా ఘటనలో రెండు లారీలు భీభత్సం సృష్టించాయి కాళేశ్వరం నుంచి మహారాష్ట్రకు నేషనల్ హైవే పై వెళ్తున్న లారీ ఎస్సీ కాలనీలో ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది ఇంట్లో నుండి ఒక్క మహిళా ఇద్దరి పిల్లలను తీసుకోని పరుగులు పెట్టడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది ఇల్లు పూర్తిగా ధ్వంసం అయిపోయింది. మరో లారీ కాళేశ్వరం పల్గుల క్రాస్ రోడ్డు వద్దా స్కూల్ వ్యాను నీ ఢీ కొట్టింది ఆ వ్యాన్లో ఆ సమయంలో పిల్లలు లేకపో వడంతో పెను మాదం తప్పినట్టు అయింది నిత్యం వం దలాది లారీలు సమయపాలన లేకుండా రోడ్డుపై విచ్చల విడిగా మద్యం సేవించి నడిపినప్పటికి స్థానిక అధికారు లు మాత్రం పట్టించుకోవడంలేదని బాధితులు వాపోతు న్నారు గతంలో స్కూల్ టైం లో లారీలను నిలిపివేసి స్కూల్ వ్యాను పిల్లలు క్షేమంగా ఇంటికి వెళ్లే దాక లారీ లో నిలిపివేసేవారు ఇప్పుడు లారీలో ట్రాఫిక్ తో స్కూల్ వ్యాన్ సైతం గంటల తరబడి ట్రాఫిక్ లో ఇరుక్కుని పిల్లలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 మార్చి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513723 | శేఖర్ ఉడుగుల | తండ్రి వెంకటయ్య | 11-22 (1)- పెద్దముప్పారం పోస్టు, మండలం నర్సింహులుపేట, పెద్ద ఉప్పారం, ముప్పారంకలాం, వరంగల్, మహబూబాబాద్, తెలంగాణ -506324 | 11-11-2024 | 4,65,251.85 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942513659 | కొంతు హేమలత | తండ్రి చందా మల్లేష్ | బ్లాక్ నెం.49, క్వార్టర్ల నెం.675, మిలీనియం క్వార్టర్స్ భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ -506169 | 06-11-2024 | 1,75,070.15 |

**వేలం తేది : 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్